


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 23-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 52 సంచిక : 89 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### దేశ, ప్రజాస్వామ్య పరిరక్షణకే

## కాంగ్రెస్‌తో కలవాల్సి వచ్చింది

- బిజెపీని ఓడించడానికే సంకీర్ణం తప్పని సరి
- హామీ ఇచ్చిన ప్రత్యేక హోదా దక్కనివ్వలేదు
- నరేంద్ర మోదీ దేశాన్నీ, ఆంధ్ర ప్రదేశ్‌నూ మోసగించారు
- ఇండియా టుడే గ్రూప్ సమావేశంలో సీఎం చంద్రబాబు



విశాఖపట్నం: కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం అరాచకపాలన నుంచి దేశాన్ని, ప్రజాసామ్య వ్యవస్థనూ కాపాడడానికోసం తెలుగు దేశం పార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలపడం తప్పని సరి అయిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇండియా టుడే గ్రూప్ శనివారం విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ ఛానల్ కన్సల్టెంట్ ఎడిటర్ రాజ్దీప్ సర్దేసాయ్ సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, మోదీ ప్రభుత్వం దేశాన్ని, ప్రత్యేకించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ధ్వంసం చేసిందని, మోదీకి ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవం లేదనీ ఆరోపించారు. నరేంద్ర మోదీ దుష్పరిపాలన నుంచీ దేశాన్ని కాపాడవలసిన బాధ్యత విజ్ఞులపైన, రాజకీయ పక్షాలపైనా ఉంది. కాబట్టే బిజెపిని ఓడించడానికి టిడిపి కాంగ్రెస్‌తో చేతులు కలపవలసి వచ్చింది అన్నారాయన. ఈ కారణంగా కొందరు అవకాశవాద రాజకీయాలు తాను చేస్తున్నాని నిందిస్తునారని, అయితే విషయమేమంటే కేంద్రంలో అధికారం కోసం ఎవరైనా బిజెపి లేదా కాంగ్రెస్‌కు మద్దతివ్వవలసిందేననీ, వేరే మార్గం లేదనీ చెప్పారు. ఫెడరల్ ఫ్రంట్ కానీ తృతీయ ఫ్రంట్ (బిజెపి యేతర, కాంగ్రెసేతర) కానీ పనిచేయవని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఒక్కసారి మాత్రమే తరువాయి 2లో..

### అన్యాయాన్ని ఎదిరించేందుకే

## ధర్మ పోరాట దీక్ష

- ప్రజల అండ ఉంటే కొండనైనా ఢీకొంటా
- కష్టపడతా.. సంపద సృష్టిస్తా..
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడతా
- శ్రీకాకుళం జిల్లా పోరాటాల గడ్డ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళంలో జరిగిన ధర్మపోరాట దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్టీఆర్‌కు శ్రీకాకుళం అంటే ఎనలేని అభిమానమని గుర్తుచేశారు. విభజన వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. విభజన తర్వాత కట్టుబట్టలతో తరువాయి 2లో..

## జీఎస్‌టీ భారం తగ్గింది

### జీఎస్‌టీ మండలి నిర్ణయం

### సామాన్యుడికి కేంద్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుక

న్యూఢిల్లీ : వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) భారాన్ని కేంద్ర ప్రభుత్వం బాగా తగ్గించింది. ఇకపై విలాస వస్తువులు మాత్రమే 28 శాతం పన్ను పరిధిలో ఉంటాయి. శనివారం జరిగిన 31వ జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మీడియాతో మాట్లాడుతూ 28 శాతం జీఎస్‌టీ పరిధిలో 34 వస్తువులు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇవన్నీ విలాస సంబంధిత వస్తువులన్నారు. మానిటర్లు, టెలివిజన్ స్క్రీన్స్, టైర్లు, లిథియం-అయాన్ బ్యాటరీలతో కూడిన పవర్ బ్యాంకులపై పన్ను తగ్గుతుంది. వీటిని 28 శాతం నుంచి 18 శాతం పన్ను పరిధిలోకి తీసుకొచ్చినట్లు జైట్లీ తెలిపారు. దివ్యాంగుల ప్రయాణానికి ఉపయోగించే వాహనాలకు ఉపయోగించే విడి భాగాలపై పన్నును 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. సినిమా తరువాయి 2లో..



## పచ్చదనం పెంపునకు సహకరించండి

- అడవుల రక్షణకు కొత్త చట్టం
- కేంద్ర మంత్రిని కోరిన సీఎం కేసీఆర్

హైదరాబాద్ : ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కేంద్ర మంత్రి హర్షవర్ధన్ శనివారం కలిశారు. ఇటీవల ఎన్నికల్లో టీఆర్ఎస్ సాధించిన విజయానికి కేసీఆర్‌ను కేంద్రమంత్రి అభినందించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు సహకరించాలని కేంద్రమంత్రిని సీఎం కేసీఆర్ కోరారు. రూ. 100 కోట్ల కంపా నిధులు విడుదల చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో 188 అటవీ బ్లాక్‌ల అభివృద్ధికి నిధులు వినియోగిస్తామని సీఎం తెలిపారు. పాలమూరు తరువాయి 2లో..

## చంద్రన్న సేన బలం ఎదురులేనిది

### మోదీ సేనలో జగన్, పవన్

### పేద ప్రజలకు అండగా ఉండేది తెదేపానే

### ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం: ప్రధాని నరేంద్ర మోదీ సేనలో పవన్ కల్యాణ్, జగన్ చేరారని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. మోదీ సేనలో ఎందరు చేరినా చంద్రన్న సేన బలం గురించి అంతా చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం శ్రీకాకుళం జిల్లాలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో నిర్వహించిన తెదేపా ధర్మపోరాట దీక్షలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ పాదయాత్ర రాజకీయాలు సీఎం పదవి కోసమేనని విమర్శించారు. అప్పుడూ, ఇప్పుడు, ఎప్పుడూ పేద ప్రజలకు తరువాయి 2లో..

## 328వ రోజు.. 3500 కి.మీ. పూర్తి



- దిగ్విజయంగా ప్రజాసంకల్ప యాత్ర
- వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే రాంబాబు

టెక్కలి/శ్రీకాకుళం: గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఆయన అనుచరులు శనివారం వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నేతలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని.. వారిలో భరోసా నింపేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర శ్రీకాకుళం జిల్లాలో దిగ్విజయంగా కొనసాగుతోంది. జననేత 328వ రోజు పాదయాత్రను శనివారం ఉదయం టెక్కలి నియోజకవర్గంలోని దామోదరపురం క్రాస్ నుంచి ప్రారంభించారు.

అక్కడి నుంచి రావివలస, నౌపడ క్రాస్, జయకృష్ణాపురం, గోపినాథపురం మీదుగా టెక్కలి వరకు పాదయాత్ర కొనసాగనుంది. సాయంత్రం టెక్కలిలో జరిగే బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొని ప్రసంగిస్తారు. అడుగు ముందుకు పడనీయని అభిమానం, తరువాయి 2లో..




## పరాయి భాష కళ్లద్దాల్లాంటిది

### ఉపరాష్ట్రపతి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ 30వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... విద్యార్థులను చూసినప్పుడు తన బాల్యం గుర్తుకొస్తుందన్నారు. కుటుంబ వ్యవస్థ చక్కగా ఉంటేనే శాంతి సౌభాగ్యాలు విరాజిల్లుతాయని చెప్పారు. కష్టపడి కలలు సాకారం చేసుకోవాలి.. అనుకున్నది సాధించాలని విద్యార్థులకు సూచించారు. మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని చదువు నేర్పించాలి. చదువుతో పాటు క్రీడలు, వ్యాయామం చాలా ముఖ్యం. యోగాతో మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. తెలివితేటలు వెలికితీయాల్సిన అవసరం విద్యావ్యవస్థపై ఉంది. అందుకే ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొచ్చారు. ఎన్ని భాషలైనా నేర్చుకోండి.. మాతృభాషను తరువాయి 2లో..

## ఏపీకి రూ.వెయ్యి కోట్లు నష్టం : యనమల

దిల్లీ: 2017-18లో ఐజీఎస్టీ నిధులు విడుదలలో సరైన విధానం పాటించక పోవడంతో ఆంధ్రప్రదేశ్‌కు రూ.వెయ్యి కోట్లు నష్టం జరిగిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. శనివారం దిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. నష్టాన్ని సర్దుబాటు చేయాలని కౌన్సిల్ భేటీలో కేంద్రాన్ని నిలదీసినట్టు చెప్పారు. 2018-19లో ఏపీకి రూ.500 కోట్లు ఐజీఎస్టీ నిధులు రావాల్సి ఉందన్నారు. అనుకున్న దానికంటే రాష్ట్రానికి 2శాతం జీఎస్టీ ఎక్కువగా వచ్చిందని, అయినా కొత్త రాష్ట్రానికి అవసరాలకు తగ్గట్టు ఆదాయం లేదన్నారు. 99 తరువాయి 2లో..



# విజయభాను సంపాదకీయం

## రైతు రుణమాఫీ ఏ మేరకు..?

తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ఇటీవల మరికొన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు రుణమాఫీని ప్రకటించినప్పటికీ ఇంకా విధివిధానాలు ప్రకటించలేదు. ఈ రాష్ట్రాలు ఆచరణలో ఏ మేర మాఫీ చేస్తాయనే ఇంకా చెప్పలేని పరిస్థితి. ఈ రాష్ట్రాల నిర్ణయం ఎట్లా ఉన్నా, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీపై చర్చ మొదలైంది. దీంతోపాటు వ్యవసాయ సంక్షోభాన్ని గట్టెక్కించ డమెట్లా అనే చర్చ కూడా ఓ మోస్తరుగా సాగుతున్నది. రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం జరుగదని వాదిస్తున్నవారు కూడా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతుబంధు వంటి పథకాలను ప్రశంసించడం గమనార్హం. పైగా వారు రుణమాఫీని వద్దంటూనే, వ్యవసాయ సంక్షోభ నివారణకు ఏ సూచనలు చేస్తున్నారో, వాటిని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తుండటం కూడా గమనించవలసిన విషయం. రైతు రుణమాఫీని విడిగా చూడకుండా, సమగ్ర వ్యవసాయ వ్యూహం లో భాగంగా చూసినవారికి దాని ప్రాధాన్యం అర్థమవుతుంది. ఇప్పటివరకు జరిగిన రుణమాఫీలు, ఇప్పుడు ఇతర రాష్ట్రాలు కొన్ని ప్రకటించిన రుణమాఫీలతో పోలిస్తే, తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న రుణమాఫీ స్వభావరీత్యా భిన్నమైంది. మిగతా నాయకుల మాదిరిగా ఓట్ల కోసం అనుసరించే ఉపశమనంగా కాకుండా వ్యవసాయ సంక్షోభంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఈ పథకం రైతులకు ఉపయోగకరంగా మారుతున్నది. జాతీయస్థాయి రాజకీయాల్లో కొత్త ఒరవడి ప్రవేశపెట్టాలని భావిస్తున్న కేసీఆర్‌కు- వ్యవసాయరంగంలో తాను సూచించే పరిష్కారాలకు తెలంగాణ నమూనా ఉపయుక్తంగా ఉంటుంది. నీతి ఆయోగ్ ఇటీవల దార్శనిక పత్రం విడుదల చేసిన సందర్భంగా ఆ సంస్థ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్, సభ్యుడు రమేశ్ చంద్ రైతుల రుణమాఫీ నిష్ఫలమనే రీతిలో వ్యాఖ్యానించారు. వీరు గతంలోనూ ఇటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అందుకు కారణాలను తమ వ్యాసాల్లో వివరించా రు. చాలామంది నాయకులు యథాలాపంగా ఓట్ల కోసం రుణమాఫీ చేస్తున్న తీరుపట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయే తప్ప కేసీఆర్ ప్రవేశపెట్టిన సమగ్ర వ్యవసాయ వ్యూహం పట్ల ఎటువంటి ఆక్షేపణల్లేవని చాలామంది నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలను గమనిస్తే అర్థమవుతుంది. పరిశ్రమలకు ఎన్ని రాయితీలు ఇచ్చినా అభ్యంతరం చెప్పని కొందరు ఆర్థికవేత్తలు రైతులను ఆదుకోవడాన్ని మాత్రం జీర్ణించుకోలేరు. మరికొందరు నిపుణులు తప్పుడు అవగాహనతో, ముందే ఏర్ప రుచుకున్న వ్యతిరేకతతో రుణమాఫీ విధానంలో లోపాలను వెదుకుతున్నారని కూడా తెలుస్తుం ది. రుణమాఫీ తాత్కాలిక ఉపశమనమే తప్ప పరిష్కారం కాదనేది ఒక వాదన. కానీ తెలంగా ణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాలను ప్రవేశపెడుతూనే దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన రైతుకు ఈ తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తున్నది. తక్షణం రైతులను గట్టెక్కించకపోతే, శాశ్వత పరిష్కారా లు కూడా ఆచరణ సాధ్యం కాదు. రైతుల్లో పదిహేను శాతం మాత్రమే బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారని, మిగతావారు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తీసుకుంటున్నారని అందువల్ల రుణమాఫీ వల్ల కొద్దిమందే లబ్ధి పొందుతారని, ఖజానాపై భారం పడుతుందని వాదిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారుల దగ్గర తీసుకున్న వారిని గుర్తించి రద్దుచేయడం అసాధ్యం. వారికి లబ్ధి కలుగడం లేదంటూ, బ్యాంకుల దగ్గర తీసుకున్న వారిని వదిలేయడం భావ్యం కాదు. పదిహేను శాతం రైతులకు రుణమాఫీ చేయడమే భారం అంటున్నప్పుడు, అందరికీ చేయడం మరింత భారం కాదా? ఒకవైపు బ్యాంకుల దగ్గర తీసుకున్నవారిని ఆదుకుంటూనే, మిగతావారిని బ్యాం కుల పరిధిలోకి తేవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలనేది తెలంగాణ ప్రభుత్వ వ్యూహం. కాగ్ కానీ, నీతి ఆయోగ్ కానీ శాశ్వత పరిష్కారాలను కాకుండా, తాత్కాలిక ఉపశమనాలను మాత్రమే తప్పుపడుతున్నాయని గమనించాలె. ఆర్థికవేత్తలు, వ్యవసాయవేత్తలు తమ పరిధిలోనే ఆలోచిస్తారు. కానీ పరిపాలకులు మొత్తం సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని పరిష్కారాలు అన్వేషిస్తారు. ముఖ్యమంత్రి వ్యవసాయరంగ వ్యూహం ఈ విధంగా రూపొందినదే. రైతులను ఆదుకోవడానికి నేరుగా నిధులు ఇవ్వడం (రైతు బంధు పథకం)తో సహా మన దేశంలో వ్యవసాయరంగాన్ని గట్టెక్కించడానికి వ్యవసాయ ఆర్థిక వేత్తలు సూచించిన పరిష్కారాలన్నీ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర వ్యూహంలో ఉండటం విశేషం. పంటకు పెట్టుబడి లేక, గిట్టుబాటు ధర ఉండక రైతులు ఇబ్బంది పడుతున్నారు.

# ఎ.పీ. ముస్లిం పర్సనల్ లా బొర్డు ఛైర్మన్‌గా హజరత్ అల్తఫ్ అలీ రజా



అమరావతి : ముస్లిం సమాజంలో సిద్ధాంతాలను పర్యవేక్షిస్తూ , ముస్లింల జీవన విధానంలో సైద్ధాంతిక సూచనలు చెస్తూ ఉండే ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అంధ్రప్రదేశ్ విభాగాధిపతిగా కొండపల్లి హజరత్ సయ్యద్ షాబుఖారీ మహాత్ములవారి ఆస్థాన పీఠాధిపతులు , ఇస్లామిక్ పండితులు హజరత్ మొహమ్మద్ అల్తఫ్ అలీ రజా నియమితులయ్యారు. ఇస్లాం సమాజానికి నిజమైనా సేవలను గుర్తిస్తూ , దేశరాజధాని డిల్లీ లో ఉన్న ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు నుంచి హజరత్ మొహమ్మద్ అల్తాఫ్ అలీ రాజాకు నియామక ఉత్తర్వులందాయి . ఈనెల 25 కొండపల్లిలో జరగనున్న ఆల్ ఇండియ ముస్లిం పర్సనల్ లా బొర్డు మొదటి సమవేశంలో అయన పదవీప్రమాణ స్వీకారం చెయ్యనున్నారు. ఆనేకమంది ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురుప్రముఖులు ఈ సమావేశానికి దేశం నలుమూలలనుంచి పెద్దఎత్తున హాజరౌతున్నారు . ఈ సందర్బంగా హజరత్ మొహమ్మద్ అల్తాఫ్ అలీ రాజా మాట్లడుతూ అంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పాటయ్యాక అమరావతి రాజధానిప్రాంతంలో తనతోపాటు ఆనేకమంది ఇస్లామిక్ ప్రముఖులు ఉన్నామని , అందులొ తనకు అల్లహ్ అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. తాను స్వచ్ఛందంగా ముస్లిం సమాజానికి చెస్తున్న నిస్వార్ధ సేవలకు గుర్తింపుగా ఈఅవకాశం లభించిందన్నారు . తన హయాంలో ముస్లిం సమాజం అభివృద్దికి , అభ్యున్నతికి కృషిచేస్తానన్నారు. హజరత్ మొహమ్మద్ అల్తాఫ్ అలీ రాజా 9848334075.



శనివారం విశాఖ దక్షిణ నియోజకవర్గములో జనసేన నాయకుడు గంపల గిరిధర్ 30వ వార్డు నందు పర్యటన చేసి అనేక సమస్యలను తెలుసుకొన్నారు. ముఖ్యముగా వృద్ధులకు అందని పించన్లు, రోడ్డు మస్యలు, అనాధలకు అందని వైద్య సేవలు మరియు వృద్ధ మహిళలకు అందని బియ్యం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో వార్డు నాయకులు అర్జున్,లక్ష్మి మరియు కుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పప్పుశనగ రైతులను ఆదుకోవాలి

- హంద్రీనీవా కింద ఆయకట్టుకు నీరిచ్చింటే ఈ పరిస్థితి వచ్చేది కాదు
- కేవలం మాటల గారడీతో రైతులను మోసం చేస్తున్నారు
- వైస్సార్సీపీ నేతలు ప్రణయ్ రెడ్డి, అశోక్ కుమార్



అనంతపురం: ఉరవకొండ నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నష్టపోయిన పప్పుశనగ రైతులను ఆదుకోవాలని వైస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి వై. ప్రణయ్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం సాయంత్రం బెలుగుప్ప, ఎర్రగుడి గ్రామాల వద్ద వర్షాభావంతో ఎండిన పప్పుశనగ పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.హంద్రీనీవా కింద ఉరవకొండ నియోజకవర్గంలో ప్రాతిపాదిత లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చిఉంటే నేడు రైతులకు ఈ కన్నీళ్ళు మిగిలేవి కావన్నారు. కేవలం చెరువుకు నీరిచ్చి రైతులను మభ్యపెడుతున్నారని విమర్శించారు.వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని తమ నాయకుడు విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన హామీ నెరవేరుస్థామన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పప్పుశనగ రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎకరాకు 15 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.లేని పక్షంలో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## 'సర్కార్ – సోగ్గాలు'

ఓరే నాయినా।  
ఎక్కడ్రా మీకు చాలలేదు  
దాహం-దాహం అని చస్తున్నారు.  
ఎక్కడ్రా మీకు చాలలేదు  
ఆకలి-ఆకలి అని చస్తున్నారు.  
సర్కార్ కొలవున్నోల్లారా।  
ఎక్కడ చూసినా! మీరేరా।  
సమ్మెలు - నిరాహారదీక్షలు  
జీతభత్యాలు చాలవని..। ...ఓరే  
మీ బ్రతుకు మాడా।  
మీ పొరుగు- ఇరుగోడు  
ఎదుటోడు- ప్రక్కోడు  
ఎలా బ్రతుకుచున్నారో। .. చూస్తున్నారురా।  
అది చాలక - దొడ్డి దారిలో  
మీ సంపాదనలు - చేయి చాపడాలు  
మీ వెనుక ఎంత తిట్టి పోస్తున్నారో।  
ఆలోసించారురా।  
అటు చూడండిరా।  
కొండ మీద రాళ్లు కొట్టినోళ్లను  
ఒక పూట తింటే -ఒక పూట పస్తునోళ్లను  
అటు చూడండిరా।  
బహు అంతస్తులు నిర్మించే కూలీల,  
ఆర్తనాధాలను ...।ఓరే।  
అటు చూడండిరా।  
క్షణం... క్షణం గండంలా గడ్పె  
ఆటో కార్మికుల ఆవేదనలను  
అటు చూడండిరా।  
ప్రైవేట్ సంస్థలలో సగం ఆకలిలో  
చస్తున్నోలను  
సర్కార్ మడం త్రిప్పిన రోజువస్తే;  
దిన కూలీల రేట్లు అధిక మొత్తం పెంచిన రోజువస్తే;  
సర్కార్ కొలువులకు ఎగబాకర  
కూలి పనులకు పోయినట్లు చేసే రోజువస్తే;  
జీతభత్యాలు చాలవని... సర్కార్ కోలవోళ్లు  
సమ్మెలు నిరాహారదీక్షలుండబోవు ఏరోజు  
...।ఓరే।

... రచన : ఎల్ సిద్ధు  
సెల్ నెం: 7702977293

# పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : బ॥ పాడ్యమి రా. 10.18 ఆరుద్ర రా. 11.24 వ.ఉ. 8.36ల 10.07 | ఆదివారం 23-12-2018

**మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు.

**వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది.

**మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.

**కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి.

**సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి.

**కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

**తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

**వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లి స్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

**ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

**మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

**కుంభం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి.

**మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.




క్రిస్టమస్ సందర్భంగా ప్రభుత్వం తరపున క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ద్వారా క్రిస్టమస్ హై టీ కార్యక్రమం శనివారం జెడ్పీ మీటింగ్ హాలులో జెసి-2 ఎవ్ వ్రాతీ. నాఅతీఅ గారి అధ్యక్షతన జరిగినది. దీనికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ జి. సృజన విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ క్రిస్టమస్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెసి -2 డాక్టర్ సిరి, తదితరులు పాల్గొన్నారు..

# అన్నదాన ట్రస్ట్‌కు పెనికేరు వాస్తవ్యుల సహకారం

రావులపాలెం : వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి ఆండాళ్ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం భక్తుల విరాళాలు అందజేస్తున్నారు. శనివారం స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది మాఘమాసం కావడంతో భక్తులు వెంకన్నను దర్శించుకోడానికి బారులు తీరి స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుఝామున ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామికి ఆలయంలో సుప్రభాత సేవ అనంతరం అభిషేక సేవలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఏడు శనివారముల వ్రతమాచరించే భక్తులతో ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజులు చేపట్టిన అన్నదాన ట్రస్ట్‌కు ఆలమూరు మండలం పెనికేరు వాస్తవ్యులు గన్ని సూర్య వెంకట నారాయణ గారి జ్ఞాపకార్థం ఆయన సతీమణి సావిత్రమ్మ, కుమార్లు గన్ని రామన్న చౌదరి (విష్ణు) ఆలయన అన్నట్రస్ట్‌కు రూ.1,11,116/-లు వెచ్చించి వెంకన్న అన్నప్రసాద వినియోగ సామాగ్రి టేబుల్స్, పరికరాలు కొనుగోలు నిమిత్తం ఆలయ ఛైర్మన్‌కు అందజేసారు. ఈ సందర్భముగా ఆలయ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు దాతలకు స్వామి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేసారు.

# విద్యార్ధులు అత్యున్నత స్ధానాలకు ఎదగాలి ...

## - ఉషోదయలో బి.బి.ఎ. మొదటి వార్షికోత్సవం ...

చోడవరం : విద్యార్ధులు అత్యున్నత స్ధానాలకు ఎదిగి, ఉద్యోగం పొందే స్ధాయి నుండి ఉద్యోగాలు ఇచ్చే స్ధాయికు ఎదగాలని బ్రాండ్ ఎక్స్ ఇండియా పార్టనర్ పి.దొరస్వామి అన్నారు. స్ధానిక ఉషోదయ కళాశాలలో శనివారం జరిపిన బి.బి.ఎ. మొదటి వార్షికోత్సవానికి దొరస్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తమ కంపెనీల్లో మూడువేల మంది పురుషులు, 18 వేల మంది స్త్రీలు పనిచేస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనం రూ.10,000లుగా నిర్ధారించినట్లు తెలియజేసారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కంటి వైద్య శిబిరం, క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి యువత వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ రంగాలతోబాటు ముఖ్యంగా సమాజ సేవకు కొంత సమయం కేటాయించాల్సిందిగా సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా యువతలో కొన్ని మార్పులు అనివార్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ మురళి ముత్యాలునాయుడు, ఉషోదయ విద్యా సంస్ధల ఛైర్మన్ జెర్రిపోతుల రమణాజి, డీన్ ఎస్.వాసు తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తాం: కమల్‌హాసన్

చెన్నై: వచ్చే ఏడాదిలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ఎంఎన్ఎం అధినేత, ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## నేడు ముగ్గురు మంత్రులు పర్యటన

నర్సీపట్నం: మండలంలోని వేములపూడి, చెట్టుపల్లి గ్రామాల్లో ఈ నెల 23న మంత్రులు చినరాజప్ప, అయ్యన్నపాత్రుడు, కిడారి శ్రావణ్‌కుమార్‌లు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రారంభోత్సవం, నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇందుకు వేములపూడి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వేములపూడిలో రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు, పిహెచ్‌సి భవనాన్ని, చెట్టుపల్లిలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించనున్నారు. అలాగే ఈ గ్రామంలో కాపు కల్యాణ మంపడం, రక్షిత నీటి పథకం ట్యాంకు నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారులు అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు.

## ఓటర్ల సంఖ్యను పెంచడానికి చర్యలు

రోలుగుంట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపడుతున్నట్లు డిప్యూటి తహశీల్దార్ సివి.చయనులు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాల బిఎల్‌ఒలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణంగా ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఓటర్ల సంఖ్య 650 నుంచి 700 వరకు ఉండాలని అలా కాకుండా హెచ్చుతగుదల ఉంటే దానికి గల కారణాలను తెలుసుకొని సరి చేయాలన్నారు. ఇందులో భాగంగా ప్రతీ బూత్‌లో పరిశీలన జరిపి ఓటర్ల సంఖ్య పెంచడానికి ప్రతీ బిఎల్‌ఒ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నాగేశ్వరరావు, వివిధ గ్రామాల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## రబీకి వరి విత్తనాలు సిద్ధం

గొలుగొండ: రబీ సీజన్‌కు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నట్లు వ్యవసాయాధికారి మధుసూధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ కార్యాలయానికి ఎంటియూ 1156 రకం వరి విత్తనాలు పదిహేను టన్నులు వచ్చినట్టు వివరించారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డుతో పాటు పట్టాదారు పాసు పుస్తకాన్ని వెంట తీసుకురావాల్సిందిగా కోరారు.

## వినాయక ఆలయంలో చోరీ

రావికమతం: రావికమతం వినాయక ఆలయంలో చోరీ జరిగింది. ఒక వ్యక్తి తాగిన మైకంలో శుక్రవారం రాత్రి ఆలయం తాళాలు పగులకొట్టి హుండిలోని నగదును పట్టుకుపోయాడు. అయితే ఆ వ్యక్తి పక్కనే ఉన్న లారీలో నిద్రించాడు. ఉదయాన్నే మేలుకొలుపు కార్యక్రమంపై వచ్చిన భక్తులకు ఆలయంలో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. అయితే పక్కన లారీలో ఉన్న వ్యక్తిని ప్రశ్నించగా తాను దొంగతనం చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులకు ఫిర్యాదు చేసేలోపు ఆ వ్యక్తి పరారయ్యాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రిపుల్ ఐటికి విజయలక్ష్మి ఎంపిక

కొయ్యూరు: బూదరాళ్ల పంచాయతీ శివారు వంతమర్రి గ్రామానికి చెందిన కొర్రా విజయలక్ష్మి ట్రిపుల్ ఐటికి ఎంపికైంది. ఇటీవల తీసిన రెండో జాబితాలో ఆమెకు ట్రిపుల్ ఐటీ సీటు వచ్చింది. వంతమర్రికి చెందిన కొర్రా పండయ్య కుమార్తె విజయలక్ష్మి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి వరకు చదివింది. తర్వాత ఆర్థిక స్థోమత లేక ఉన్నత చదువులకు స్వస్తి పలికింది. ఈ విషయం తెలుసుకున్న గూడెంకొత్తవీధి కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది ఆమెను తమ వద్ద చేర్పించారు. దీంతో విద్య పట్ల ఆసక్తి కలిగిన విజయలక్ష్మి పట్టుదలతో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించింది. ఇటీవల విడుదల చేసిన రెండో జాబితాలో ఆమెకు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటిలో సీటు వచ్చింది. విజయలక్ష్మి ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏటిడబ్ల్యూఒ శ్రీనివాస్, ఎంఇఒ బోడంనాయుడు, మంప ఎస్సై శ్రీనివాసరావు ఆమెను అభినందించారు.

## నేడు జిల్లా స్థాయి తైక్వాండో టోర్నీ

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణంలో ఆదివారం జరిగే జిల్లా స్థాయి తైక్వాండో టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని తైక్వాండో కోచ్ నగిరెడ్డి సత్యనారాయణ కోరారు. పట్టణంలోని తైక్వాండో క్లబ్ వద్ద టోర్నీ పోస్టర్‌ను విడుదల చేశారు. ధర్మవరంలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద జరిగే ఈ టోర్నీలో 16 క్లబ్‌లకు చెందిన క్రీడాకారులు పాల్గంటారని తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాల, బాలికలకు టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త జివి.రెడ్డి, న్యాయవాదులు రాయవరపు సుధాకర్, పివి.రమణ, మున్సిపల్ కోఆప్షన్ మెంబరు దత్తాత్రేయ, తైక్వాండో మహిళా కోచ్ గేదెల జ్యోతి, సాయిదుర్గా, జి.విజయ్ కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంఇఒగా అమృతకుమార్



గొలుగొండ: గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంఇఒగా టి.అమృతకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం గొలుగొండ ఇన్‌చార్జ్ ఎంఇఒగా పని చేసిన చీడిగుమ్మల హెచ్‌ఎం నాగేంద్ర నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఇఒ అమృతకుమార్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. దీనికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## జీ.వి.ఎం.సి. 5వ వార్డులో రావాలి జగన్ కావాలి జగన్



భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం జీ.వి.ఎం.సి .5.వ వార్డు బి.ఎస్.ఎన్. కాలనీ లో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని వార్డు అధ్యక్షులు పాతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయిన సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మాట్లాడాతూ . గడప గడపకు వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కోసం వివరించాలని. లగే ,ఈ సారి జగనన్న ను గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, జన్మభూమి కమిటీలు, మధ్య తరగతి కుటుంబాలను దోచుకుంటే ,మంత్రులు ఎం.ఎల్. ఎ.లు..రాష్ట్రాన్ని దోచేసి ఎక్కడకి అక్కడే బూకబ్జా లు చేశారన్నారు... ఇసుక,మట్టిని ,కూడ వదలకుండా మాయ చేస్తున్నారని తెలిపారు ..ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణిత శాస్త్ర వేడుకలు



భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో గణిత శాస్త్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో ఎ.వి.ఎన్. కళాశాల నుంచి కెప్టెన్ పోఫసెర్ రామకృష్ణ, ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం లో పురాతన కాలం నుండి బారతీయ గణితశాస్త్ర వేత్తల కృషిణి గుర్తిస్తూ ప్రస్తుత సాంకేతిక రంగంలో గణిత శాస్త్ర ప్రాముఖ్యతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫసర్ ఎస్.ఎన్.వి గణేష్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ రంగంలో గణితం ఏవిదంగా ఉపయోగ పడుతుందో తెలుపుతూ అన్ని సాంకేతిక నూతన పోకడలకూ గణిత మే మూలము అని గణిత శాస్త్రాన్నిఒక సబ్జెక్టు గా కాకుండా ఒక బాషగా నేర్చుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫసెర్ చందూ సుబ్బారావు,డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్,కళాశాల జనరల్ సెక్రెటరి ఎం.ప్రియాంక,మేనేజింగ్ డై రెక్టర్ శ్రావణ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ ఎం.నందిష్లు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్ళు తొలగింపు



భీమునిపట్నం: స్థానిక ఎస్.ఓ ఎస్ విలేజ్ దగ్గర నుండి బీచ్ రోడ్ లో వున్న పోలమాంబ గుడివరకు అరవై అడుగులు రోడ్ వెడల్పు చేస్తున్నారు. రోడ్డు విస్తరణ లో భాగంగా స్థానిక జడ్పీ గెస్ట్ హౌస్ ప్రక్కన ఖాళీగా ఉన్న ఇళ్ళు ను జివిఎంసి సిబ్బంది తొలగించారు. ఇందులో ఎసిపి హరిబాబు, బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ మెహబూబాజాన్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది గణేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు



భీమునిపట్నం: కిటిన్ పేట లో వున్న సన్ స్కూల్ లో క్రిస్మస్ వేదుకలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా భీమిలి మండ విద్యా శాఖాదికారి బాలమణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన మంచి మార్గంలో అందరూ నడుస్తూ ప్రతీ మతాన్ని,కులాన్ని,గౌరవిస్తూ విద్యార్ధులంతా కరుణ, దయ,జాలి,కలిగి మంచి విద్యాబుద్ధులు తో బావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థులు ప్రదర్శించినమంచి సమరయుడు,క్రీస్తు జననం అనే నాటికలు, గ్రూప్ సాంగ్స్,కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో సన్ స్కూల్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు,పాస్టర్లు సంతోష్ పాల్ శ్యాంబాబు,సన్ స్కూల్ హెచ్ ఎం.అరుణ్ కుమార్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## మార్టూరులో రావాలి జగన్ కావాలి జగన్

### వైసిపి సమన్వయకర్త యు వి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం :మండలంలో మార్టూరు గ్రామంలో యలమంచిలి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) శనివారం రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఆయన ఇంటింటి తిరిగి నవరత్నాల గురించి వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు .కన్నబాబురాజు సమక్షములో సుమారు 200 మంది వైసిపి లో చేరారు .ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) ,మాజీ ఎంపీపీ చేకూరి శ్రీనివాసురాజు ,నర్మాల కుమార్ ,ద్వారపురెడ్డి బాబ్జి ,దేశంశెట్టీ శంకర్ ,పిన్నంరాజు వాసు ,ఎన్ అచ్యుతరామరాజు అదిక సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఎబిఎం విద్యాసంస్థల్లో జాతీయ గణిత దినోత్సవం



నర్సీపట్నం: రామానుజన్ జయంతి సందర్భంగా ఎబిఎం జూనియర్, డిగ్రీ కళాశాలల్లో జాతీయ గణిత దినోత్సవంను విద్యార్థులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు రామానుజన్ చిత్రపటంకు పూలదండ వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ జీవిత చరిత్రను తెలిపి వారిని ఆదర్శంగా తీసుకొని గణితంపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. సీనియర్ గణిత ఉపాధ్యాయులు కె.వాసు మాట్లాడుతూ నిత్య జీవితంలో గణితం చాలా అవసరమన్నారు. క్లిష్ట సమస్యలకు పరిష్కారం గణితం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.నగేష్, ఎస్.సరోజిని, ఎవి.రమణాచారి, డి.బుల్లిబాబులను అధ్యాపకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.గిరిబాబు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### హరిప్రసాద్‌శ్రీవిద్య కళాశాలలో

## అట్టహాసంగా గణిత దినోత్సవం



నర్సీపట్నం: శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నర్సీపట్నంలో ప్రముఖ కళాశాల అయిన శ్రీవిద్య హరిప్రసాద్ కళాశాలలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కళాశాల కరస్పాండెంట్ ఎల్.హరిప్రసాద్ మాట్లాడుతూ లెక్కల శాస్త్రానికి చక్కని, క్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపిన మేధావి రామానుజన్ అన్నారు. పదవ ఏటనే ఉపాధ్యాయుడిని 0తో 0ను గుణిస్తే ఒకటి వస్తుందా..? అని అడిగిన ప్రతిభాశాలి అని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామజోగారావు మాట్లాడుతూ శాస్త్రం ఏదైనా దానిలో ఏదో ఒక రూపంలో గణితం అంటిపెట్టుకొని ఉంటుందని, ఖచ్చితంగా శతశాతం మార్కులు సాధించగలరని విద్యార్థులు దీమాగా భావించే శాస్త్రం గణితశాస్త్రం అని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రమణ, గణిత అధ్యాపకులు బిటి.నాయుడు, గణేష్, నూకరాజు, ఉమామహేష్, సరస్వతి, డిఎన్‌ఆర్ నాయుడు, అబ్దుల్, సందీప్, అకౌంటెంట్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సత్‌ప్రవర్తనతో ఉండాలి

### నాతవరం ఎస్సై సత్యనారాయణ



నాతవరం: విద్యార్థులు సత్‌ప్రవర్తనతో అవసరమని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ అన్నారు. నాతవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు వివిధ అంశాలపై ఏర్పాటైన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు, టీవీలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. విద్యార్థిలను లను ఎవరైనా వేధిస్తే తమ దృష్టికి తేవాలని సూచించారు. విద్యార్థులు సత్‌ప్రవర్తన తో మెలగాలని, అప్పుడు లక్ష్యాలు సాధించగల రని విద్యార్థులకు సూచించారు. ఈ సమావేశం లో హెచ్‌ఎం కె.శివరామప్రసాద్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి వరహాలబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు



ఘనంగా దత్త జయంతి వేడుకలుకొయ్యూరు: శింగవరం సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి మణికుమారి, టిడిపి జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు ఎంవివి.ప్రసాద్‌లు ఆలయంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ మండల యువనేత అనిశెట్టి చిరంజీవి ఆధ్వర్యంలో సుమారు 1000మందికి అన్నసమారాధాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ పూజారి ధన్యంరాజు రాంబాబుశర్మచే శనివారం తెల్లవారుజాముకి ప్రభాతహారతితో మొదలై గంధమాభిషేకం, పాలాభిషేకంతో పాటు అర్చన అభిషేక పూజలు చేశారు. ఉదయం నుంచి రాజేంద్రపాలెం, శింగవరం, కాకరపాడు, కొయ్యూరు, రేవళ్లు, మాకవరం, నడింపాలెం నుంచి భక్తులు పాల్గన్నారు. ఆలయ కమిటీ జలుమూరి నాగేశ్వరరావు, కందుకూరి వెంకటేశ్వరరావు, పల్లా కళ్యాణం, కొండక వీరభద్రరావుఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అనంతరం సాయంత్రం ఆలయంలో భజనా కార్యక్రమం మాకవరం వారి లక్ష్మిగణపతి భజన బృందంతో నిర్వహించారు.

## గణిత మేదావి రామానుజన్ జన్మదిన వేడుకలు

భీమునిపట్నం: కిటిన్ పేటలో వున్న సన్ స్కూల్ లో గణిత మేదావిశ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు వేడుకలు గణంగా నిర్వహించారు. స్కూల్ లో ఉన్న గణిత ఉపాద్యాయులు అంతా కలిసి రామానుజన్ పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటారని తెలియజేసారు .ఆయన కు ఉపాద్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు.

రామానుజన్ తన పదమూడవ ఏటనే త్రికోణమితిని అధ్యయనం చేయడ మే కాక కొత్త సూత్రాలను కనిపెట్టారని 1729 ని రామానుజన్ సంఖ్య అంటారని ఉపాద్యాయులు తెలిపారు. ఇంధులో విద్యార్దులు ఉ పాద్యాయులు పాల్గొన్నారు.

## ఘణంగా పోలమాంబ అమ్మవారి నెల పండగ

భీమునిపట్నం: భీమిలి మత్స్యకార ఆరాధ్యదైవం పోలమాంబ అమ్మవారి నెల పండగ శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించిన అనంతరం అమ్మవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో మహిళలు ఆలయం లో అమ్మవారికి భక్తి శ్రద్ధ లతో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమంను మాజీ మంత్రి వర్యులు ఆర్.ఎస్.డి. పి.ఎ.ఎన్ రాజు ప్రారంభించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు మరియు భీమిలి డివిజన్ టిడిపి అద్యక్షులు గంటానూకరాజు, కమిటీ సభ్యులు వాసుపల్లి కొండబాబు,అల్లిపిల్లి నర్సింగరావు, బర్రి కొండ, అల్లిపిల్లి అప్పారావు, మట్టా కొండ, వాసుపల్లి దాసు, పైడిపల్లి నర్సింగరావు ,కొక్కిరి. అప్పన్న, కాసరపు. నాగరాజు, ఎల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం



కొయ్యూరు: ఈ నెల 13 నుంచి ప్రారంభమైన స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం శనివారంతో ముగిసింది. మండలంలోని 33 పంచాయతీ కేంద్రంలో నిర్వహించారు. పంచాయతీ కేంద్రాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం మండల కేంద్రం రాజేంద్రపాలెం, అల్లూరి సీతారామరాజు స్మారక మందిరం దగ్గరలోని చెత్తను తొలగించారు. నల్లగొండ పంచాయతీలో కూడా స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

కో-ప్రొడ్యూసర్స్ కావలెను
త్వరలో మేము ప్రతిష్టాత్మకంగా నిర్మించబోవు మల్టీస్టార్ చిత్రానికి సహాయ నిర్మాతలు కావలెను
95532 45023
95819 91533

2019 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

# నగరంలో గడప గడపకు నవరత్నాలు కార్యక్రమం



విశాఖపట్నం: నగరం 1వ వార్డ్ పరిధిలో గల శివశంకర్ నగర్ ప్రాంతంలో గడప గడప కు నవరత్నాలు కార్యక్రమంలో శ్రీనివాస్ వంశీకృష్ణ పాల్గొన్నారు. స్థానిక ప్రజలను స్వయంగా సాయంత్రం 4.30 గంటల నుంచి కలసుకుంటూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ, నవరత్నాలు కరపత్రాలను అందజేస్తూ పాదయాత్ర కొనసాగుతుంది.

కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి అందరికి మేలు కలిగిస్తారని సీఎంగా మీరు అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పాదయాత్రలో ఒక అవకాసం ఎమ్మెల్యేగా ఇవ్వాలని ప్రజలును కోరారు. సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయటంలో రాజన్న బిడ్డ జగన్మోహన్ రెడ్డికి సాధ్యం అని ఒక అవకాశం సీఎంగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బూత్ సభ్యులు మరియు వైసీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రంగా వర్ధంతికి కాపులంతా తరలిరావాలి

## రాదారంగ అభిమాన మండలి కన్వీనర్ బాలాజీ




విశాఖపట్నం: విశాఖలో ఈ నెల 26వ తేదీన జరపబోవు వంగవీటి మోహనరంగ 30వ వర్ధంతి కార్యక్రమానికి కాపు, తెలగ, బలిజ తెగలవారంతా కలిసి రావాలని రాదారంగ అభిమాన మండలి కన్వీనర్ గాదె బాలాజీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక హోటల్‌లో వర్ధంతికి సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు, తెగల వారంతా ఐకమత్యంగా మెలగాలన్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అందరు నేతలు ఈ కార్యక్రమానాకి హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రంగ కాపు జాతికోసం చేసిన సేవలను వివరించారు. బుధవారం ఉదయం ఆర్కే బీచ్‌లో శ్రీ కృష్ణదేవరాయ విగ్రహ నుండి సిరిపురం, ఆర్టీసీ కాంప్లెక్స్ ఫ్లేఓవర్ మీదుగా న్యూకాలనీ, దొండపర్తి, అక్కయ్యపాలెం వద్ద ఉన్న షాదిఖానా వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. అదే రోజు మధ్యాహ్నం షాదిఖానా కళ్యాణ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంచేపడుతున్నట్లు తెలిపారు. పొట్టి మూర్తి మాట్లాడుతూ కాపులలో ఐక్యత లేకపోవడం వల్లే నాయకత్వాన్ని చేజిక్కించుకోలేకపోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఎస్. భాస్కర్, కేదారి లక్ష్మి, కరణంరెడ్డి నరసింగరావు, సునీల్, సునీత, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# టీ10 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వైసిపి నాయకులు



విశాఖపట్నం: పారిశ్రామిక ప్రాంతం శ్రీహరి పురంలోని గల్లలపాలెం గ్రౌండ్స్‌లో శుక్రవారం జగన్ పుట్టిన రోజు సందర్భంగా టీ10 క్రికెట్ టోర్నమెంట్‌ను విశాక నగర పార్లమెంట్ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, నగర వైసిపి అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 110 టీమ్‌లు పాల్గొంటున్నాయని, పైనల్స్‌లో గెలిచిన టామ్‌కు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో యువత అత్యధికంగా వైసిపి పార్టీకి అండగా ఉండడం, ఆ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాదించడం తప్పదని అన్నారు.

ఈ కార్యక్రమంలో దాడి సత్యనారాయణ, కలిదిండి బద్రీనాద్, లక్ష్మనరావు, రాంమ్మోహనరెడ్డి, నూకరెడ్డి, దనలత తదితరులు పాల్గోన్నారు.

# గ్రామీణా తపాలా ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయూసి



యలమంచిలి : దేశవ్యాప్తంగా ఉన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ డిమాండ్ చేశారు. గ్రామీణ తపాల ఉద్యోగులు సమ్మె శనివారం నాటికి ఐదవ రోజుకు చేరిన సందర్భంగా దీక్షా శిబిరం వద్దకు ఏసుదాస్ వెళ్లి మద్దతిచ్చి మాట్లాడుతూ జెడిఎస్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రిటైర్మెంట్ జెనిఫిట్స్ 2016 నుండి అమలు చేసి ఉద్యోగ భద్రత మరియు ఉద్యోగులు లాగా పరిగణించలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎస్. సత్యనారాయణ, డి. విజయ్కుమార్ తదితరులు సంఘీబావం తెలిపారు. యూనియన్ సభ్యులు వి. జోగినాథం, పి. త్రిమూర్తిలు, ఎం. ముఖేష్, ఎం. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బుర్రిగుడలో దాహం కేకలు

## అర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు పట్టదా..

అరకులోయ : మండలం,మాదల పంచాయతీ బుర్రిగుడ గ్రామంలో మంచినీరు లేక తీవ్ర అష్టకష్టాలు పడుతున్నామని గిరిజనసంఘం నాయకుడు కె.రామరావు ఎదుట గ్రామస్తులు గోడు వినిపించారు.గ్రామంలో సుమారు 70 కుటుంబాలు జీవిస్తున్నాము అని తెలిపారు. కొళాయిలు బిగించి నెలలు తరబడి అవుతున్న అధికారులు అర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు చలనం లేదు. అసలు అర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు నిర్లక్ష్యం వల్లే తమరికి ఈ గ్రామంలో ఈ పరిస్తితి నెలకొంది అర్.డబ్ల్యూ.ఎస్ అదికారులను అడిగితే నేడు,రేపు అని కాలం గడుపుతు మర్చిపోతున్నారు అని ఆయన అన్నారు. కొళాయి పనులు పూర్తిచేసి వెంటనే మంచినీరు సి.పి.ఎమ్.పార్టీ మండల కార్యదర్శి కె.రామరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు కిల్లో. రాధమ్మ, గుబ్బై.సీమ, కిల్లో.జానకి.పద్మ, శివకుమార్, పంచాయితీ నాయకులు పాంగి.రామన్న తదితరులు పాల్గొన్నారు.



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో పరవాడ కార్యదర్శి శుభాష్ అధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా తడి పొడి చెత్తలను విడివిడిగా గుర్తించి, చెత్త నుండి సంపద తయారీ కేంద్రంకు తరలించారు.

# బిసి కాలనీ వాసుల తాగునీటి కష్టాలు తీరాయి

పరవాడ: మండల కేంద్రమైన పరవాడ బిసి కోలనీ ప్రజలు రెండు మూడురోజులు నుండి విద్యుత్ మోటారు పాడైపోయి మంచినీళ్ళులేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే స్పందించిన అర్ డబ్లూయస్ అదికార్లు మోటారుకిసంబందించిన పరికరాలును మార్చి విద్యుత్ మోటారునీ శనివారము బాగుచేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, జన్మభూమి కమిటి మెంబర్ రెడ్డి శ్రీనువాసురావు, రెడ్డిచిన్నా, పైలరమణ తథితర్లు పాల్గోన్నారు.

# వైసీపీలో చేరిన బొదిరెడ్డి.గోపి



అన్నవరం: తూ.గో.జిల్లా మాజీ కాకినాడ పార్లమెంటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా, ఏలేశ్వరం మండలం మాజీ ఎంపిటీసి సమాఖ్య అధ్యక్షుడిగా పని చేసిన బొదిరెడ్డి.గోపి శనివారము ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బొదిరెడ్డి.గోపి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం కో.ఆర్డినేటర్ పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ గెలుపుకి తన వంతు సాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా గురు దత్తాత్రేయుని జయంతి వేడుకలు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో దత్త జయంతి పురస్కరించుకుని సుబ్బరాయపురంలో ఉన్న దత్తాత్రేయుని ఆలయంలో వారణాసి. సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. త్రిమూర్తి స్వరూపంగా కీర్తించే గురు దత్తాత్రేయ స్వామివారికి ఉదయం పంచామృతాలతో అభిషేక ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంను మహేంద్రవాడ.సత్య సాయి జగదీష్ శర్మ, భమిడిపాటి.రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తరించారు.

# కాత్రేనికోనలో మందుబాబు వీరాంగం



కాత్రేనికోన : కాత్రేనికోన మండలంలో శనివారం రాత్రి సమయంలో మద్యం మత్తులో మునిగి మందుబాబు వీరాంగం చేసి ప్రజలను ఇబ్బంది పెట్టాడు. ట్రాఫిక్ అంతరాయం కలిగించాడు ఎవరినీ లెక్క చేయకుండా రహదారిపై అడ్డంగా పడుకుని చాలా సమయం వృథా చేసాడు. స్థానిక పోలీసులు వచ్చి మద్యం మత్తులో ఉన్న ఈ మందు బాబును ప్రక్కకు లాగినప్పటికీ యధావిధిగా మళ్లీ రహదారిపై నే ఉండటంతో ప్రజలకు పోలీసులకు ఆటంకం ఏర్పడింది. కాత్రేనికోనలో ఈ విధంగా మందుబాబు వ్యవహరించడం ప్రజలను ఇబ్బంది పడేలా చేసింది.

# కళ్యాణమండపంలో దొంగతనం ...

చోడవరం : పట్టణంలోని అన్నదానపు వారి వీధిలో ఉన్న సాయిదేవి (కాళ్ల అప్పారావు) ఫంక్షన్ హాలులో కిలపర్తి రాంబాబు కుమారుడు పెళ్లి వేడుకలో పెళ్లి కుమార్తెకు చెందిన సుమారు 4 తులాల బంగారం ఆభరణాలు చోరీకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. పెళ్లి కుమార్తెను అలంకరిస్తున్న గదిలో ఉండే ఆభరణాలు 2 తులాల బంగారు గావుతాడు, తులం చెంప స్వరాలు, ముప్పావు తులం నల్లపూసలు చోరీకు గురయ్యాయని బాధితులు తెలియజేసారు. సీసీ కెమెరాల్లో 13 సంవత్సరాల వయస్సు కల్గిన బాలికలు తీసి, ఎడ్లవీధివైపు వెళ్లినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించి రాంబాబు ఫిర్యాదు మేరకు ఎస్సై కె.మల్లేశ్వరరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఐ.పి.సి. 340 ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలియజేసారు.

# చంద్రన్న కానుక ప్రారంబించిన గిరిజన మంత్రి



అరకులోయ: మండలంలో డి.అర్.డిపో పరిదిలో క్రిస్మస్,సంక్రాంతి సంధర్భంగా తెల్లరేషన్ కార్డు దారులకు చంద్రన్న కానుకలు అరకులోయ డిపోలో ప్రారంబించారు. ఈ సంధర్బంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి కిడారి.శ్రావణ్ కుమార్ శనివారం స్వయంగా రేషన్ కార్డు దారులకు చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరికి చంద్రన్న కానుకలు అందెల ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. కేజీ గోధుమపిండి, కందిపప్పు, పాంఆయిల్, బెల్లం, శనగపప్పు, ఈ కానుకలో ప్యాకేజ్ ఉంటాయి అన్నారు. అరకులోయ మండలంలోని 27 డిపోల పరిధిలో 14,875 రేషన్ దారులకు ఇది పంపిణీ జరుగుతుంది అన్నారు.అలగే పెథాయ్ తుపాన్ బాధితులకు ముఖ్యమంత్రితో మాట్లాడి నష్టపరిహారం అందెల చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యార్థులు సాంకేతికతపై దృష్టిసారించాలి

## అవంతిలో ముగిసిన సృజన-2కె18



మాకవరపాలెం ; మాకవరపాలెం మండలం అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సృజన-2కె18 పేరున నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం అట్టహాసంగా ముగిసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని, విజ్ఞాన శాస్త్రంలోని తమ ప్రతిభను చూపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కేటగిరీలో గొలుగొండ మండలం చీడిగుమ్మల జడ్పీపాఠశాల విద్యార్థులు మణికంఠ, శివమణి ప్రదర్శించిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన (ఎకో ఫ్రెండ్లీ బ్రిక్స్)ప్రదర్శన ఆకట్టుకొని, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. నర్సీపట్నం శ్రీవిద్యాంజలి పాఠశాల విద్యార్థులు ఇందిర, శ్రీనిత్య ప్రదర్శనకు రెండో బహుమతి లభించింది. పాలిటెక్నిక్ కళాశాల కేటగిరీలో సంతోష్‌కుమార్, వెంకట్ సాయి ప్రదర్శనకు మొదటి బహుమతి రాగా, లక్ష్మిశ్రీనివాస్, పుష్పక్ ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అంతకుముందు నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రామ్‌కో సిమెంట్స్ జనరల్ మేనేజరు అజిత్ కుమార్ పాల్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, దీనికి గానూ విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యత పెంచుకోవాలన్నారు. నానాటికీ అందుబాటులోకి వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఈఆర్‌పీ ఆశోక్‌నాథ్ బిస్వాల్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.మోహన్‌రావు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

రావులపాలెం : పేదల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆత్రేయపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసారు. ఈ కార్యక్రమాల్లో శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొనగా మాజీ ఎమ్మెల్యే నియోజక వర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, వాడపల్లి దేవస్థాన చైర్మన్ కరుటూరి నరసింహారావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు. వెలిచేరు యుపిపాలెంలో 10 లక్షలతో అలాగే నార్కెడిమిల్లి గ్రామంలో 10 లక్షలతో, ర్యాలి గ్రామంలో 10 లక్షలతో, పులిదిండి గ్రామంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించిన బిసి కమ్యూనిటీ హాల్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏ ఎమ్‌సి చైర్మన్ వేగేశ్న చంద్రరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, తహశీల్దారు రామోజీ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ఆనందంగా జరుపుకోడానికే చంద్రన్న కానుక

## శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



రావులపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్రంలో ప్రతి ఒక్కరు క్రిస్మస్, సంక్రాంతి పండుగలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలనే సదుద్దేశ్యంతో చంద్రన్న క్రిస్మస్, సంక్రాంతి కానుకలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని శాసనమండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆత్రేయపురం మండలం, పులిదిండి గ్రామంలో చంద్రన్న క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికి పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్రంలోని ప్రజలందరూ పండుగలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే సదుద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రిస్మస్ కానుకలు అందిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అత్యంత చేరువగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కె. వి. సత్యనారాయణరెడ్డి, తహశీల్దారు రామోజీ, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## ఈ సినిమాతో నా కోరికలన్నీ నెరవేరాయి!











దివంగత మహానటుడు నందమూరి తారకరామారావు జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న చిత్రం ఎన్టీఆర్. ఆయన తనయుడు బాలకృష్ణ టైటిల్ రోల్‌ని పోషిస్తున్నారు. ఎన్టీఆర్ కథానాయకుడు ఎన్టీఆర్ మహానాయకుడు అనే రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి దర్శకుడు. ఈ చిత్ర ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. కీరవాణి సంగీతాన్నందించారు. థియేట్రికల్ ట్రైలర్‌ను ఎన్టీఆర్ కుమార్తెలు లోకేశ్వరి, పురందేశ్వరి, భువనేశ్వరి, ఉమామహేశ్వరి ఆవిష్కరించారు. ఆడియోను ఎన్టీఆర్ తనయులు మోహనకృష్ణ, రామకృష్ణ, బాలకృష్ణ ఆవిష్కరించారు.

బాలకృష్ణ మాట్లాడుతూ నాన్నగారి స్వస్థలమైన నిమ్మకూరులో ఈ కార్యక్రమం చేద్దామనుకున్నాం. అయితే తుపాను ప్రభావం ఇంకా ఉండటంతో అక్కడ కార్యక్రమాన్ని వద్దనుకున్నాము. నేను ఎవరినీ అని ఎవరైనా అడిగితే మొదట భారతీయుణ్ణి అంటాను. ఆ తర్వాత తెలుగువాడిని అంటాను. మరలా అడిగితే నందమూరి తారకరామారావు గారి కొడుకు అంటాను. మళ్లీ అడిగితే అన్నగారి అభిమానిని అంటాను. ఆయన వారసుడిగా ప్రేక్షకుల ముందుకు రావడం పూర్వజన్మ సుకృతం. రామారావుగారి జీవిత సారాంశం, సందేశాన్ని భావితరాలకు అందించాలని ఎంతో పరిశోధన చేసి ఈ సినిమాను రూపొందించాం. ఎన్టీఆర్ యావత్ భారతదేశం గుర్తుంచుకునే వ్యక్తి. అందుకే తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో ఈ సినిమాను డబ్బింగ్ చేయబోతున్నాం. ఈ సినిమా ద్వారా నా కోరికలన్నీ నెరవేర్చుకోవడం ఆనందంగా ఉంది. సొంత బ్యానర్ పెట్టి సినిమా చేద్దామని ఎప్పుడో అనుకున్నాను. కానీ కుదరలేదు. ఎన్టీఆర్ బయోపిక్ తీయాలని రాసిపెట్టుంది. మా నందమూరి కుటుంబ సభ్యుల ఆమోదంతో, సమ్మతితో ఈ సినిమా చేయడం జరిగింది. రామారావుగారిని నా ఆలోచనల్లో చూపించారు దర్శకుడు క్రిష్. నేను ఏ రుణాన్ని ఉంచుకోను. గౌతమిపుత్ర శాతకర్ణితో తల్లి రుణం తీర్చుకున్నాను. ఈ సినిమాతో తండ్రి రుణం తీర్చుకున్నాను. ఎన్టీఆర్ బయోపిక్ చేయడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాను అన్నారు.

### బాబాయ్‌ని చూస్తే గర్వంగా ఉంది

జూనియర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ నేను ఈ రోజు నందమూరి కుటుంబ సభ్యుడిగా ఈ వేదిక మీద మాట్లాడటానికి రాలేదు. ఆ మహానుభావుడి వల్ల లబ్ది పొందిన ఒక తెలుగువాడిగా మాట్లాడటానికి వచ్చాను. ఎన్టీఆర్ ఒక కుటుంబానికి చెందిన వ్యక్తికాదు. తెలుగువాడిగా పుట్టినటువంటి ప్రతి ఒక్కరికి చెందిన ధృవతార. ప్రతి తెలుగువాడి ఆర్తిలోంచి, శ్రీరామచంద్రుడి కటాక్షంతోనే నిమ్మకూరు అనే గ్రామంలో ఎన్టీఆర్ రూపంలో ఓ ధృవతార వెలిసింది. ఎన్టీఆర్ గొప్ప నటుడు, తండ్రి, నాయకుడే కాదు...దేశానికి తెలుగువాడికి ఖ్యాతిని, గర్వాన్ని చాటిన వ్యక్తి. ఆ మహానుభావుడి చరిత్రను మా తర్వాతి తరానికి కూడా తెలియజేస్తున్న బాబాయ్‌ని చూస్తే గర్వంగా ఉంది అన్నారు.

క్రిష్ మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశాన్నిచ్చిన బాలకృష్ణ, నిర్మాతలకు సర్వదా రుణపడి ఉంటాను అన్నారు. కృష్ణ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి నేను రామారావుగారి అభిమానిని. డిగ్రీ పూర్తయ్యాక రామారావుగారిని చూడటానికి మాద్రాస్ వెళ్లి.. మీ సినిమాలో ఏదైనా అవకాశమివ్వని అడిగాను. ఐదారు సంవత్సరాలు ఆగితే నటుడిగా ప్రయత్నించవచ్చని చెప్పారాయన. ఆ తర్వాత కొన్నేళ్లకు స్త్రీ జన్మలో ఎన్టీఆర్ తమ్ముడిగా నటించాను. ఆయనతో కలిసి నటించిన దేవుడు చేసిన మనుషులు అఖండ విజయం సాధించింది. అన్ని సినిమాల్లో ఆయన తమ్ముడిగానే నటించాను. రామారావు గెటప్‌లు బాలయ్య ఫోన్‌లో నాకు చూపించారు. వందశాతం బాలయ్య ఎన్టీఆర్‌లాగానే కనిపించారు అన్నారు. విద్యాబాలన్ మాట్లాడుతూ ఇది నా తొలి తెలుగు చిత్రం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇదొక భావోద్వేగభరితమైన ప్రయాణం. సినిమాలోని బాలకృష్ణ పాత్రను ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు అన్నారు.

కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ తాతయ్య దగ్గరి నుంచి అంకితభావాన్ని నేర్చుకున్నాను. ప్రజల రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో ఆయన మహానాయకుడిగా ఎదిగారు.



సమాజానికి ఎన్నో మహత్తరమైన కార్యాల్ని చేశారు. తాతయ్య బయోపిక్‌ను తీయడం ఒక్క బాలయ్య బాబాయికే సాధ్యమైంది. ఈ సినిమాలో నాన్నగారు హరికృష్ణ పాత్రను చేయమని బాబాయ్ అడిగినప్పుడు వెంటనే అంగీకరించాను. సినిమాలో నా గెటప్‌ను చూసి అచ్చు మా అన్నయ్యలా వున్నావు అంటూ బాబాయ్ ప్రశంసించారు అన్నారు. కీరవాణి మాట్లాడుతూ రామారావుగారి చివరి సినిమా మేజర్ చంద్రకాంత్‌కు నేను సంగీతాన్నదించడం గర్వంగా భావిస్తాను. నేను రామారావుగారి వీరాభిమానిని. ఆయన శ్రీకృష్ణపాండవీయం చిత్రాన్ని కొన్ని వందలసార్లు చూశాను అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఎన్టీఆర్, కృష్ణంరాజు, రాఘవేంద్రరావు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మోహన్‌బాబు, వరప్రసాద్‌రెడ్డి, సుబ్బిరామిరెడ్డి, కల్యాణ్‌రామ్, నాజర్, మురళీశర్మ, పరుచూరి బ్రదర్స్, ఎన్.శంకర్, కృష్ణారెడ్డి, బోయపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

---

## నవరత్నాలుతోనే నవయుగం ప్రారంభం

**- రాజన్న ఆశయాలు సాధనకోసం జగనన్నను సీఎం చేద్దాం - అదీప్‌రాజ్ ప్రజాభరోసా యాత్రకు విశేష స్పందన**

సబ్బవరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, జననేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కొరకు తాను అధికారంలోకి వస్తే అమలు చేయబోవు నవరత్నాలు సంక్షేమ పథకాలుతోనే ఆంధ్ర రాష్ట్రంలో నవయుగం ప్రారంభం అవుతుందని పెందుర్తి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పేర్కొన్నారు. మండలంలోని వంగలి, అంతకాపల్లి, ఒమ్మివానిపాలెం రావలమ్మపాలెం గ్రామాల్లో అదీప్‌రాజ్ ప్రజాభరోసా యాత్రకు శనివారం విశేష స్పందన లభించింది. ఈ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ సీనియర్ రాజకీయ నాయకులైన కొటాన రాము, వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు, అదీప్ రాజ్ వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. వంగలిలో అదీప్‌రాజ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. తన సొంత నిధులతో బొర్రమాంబ గుడి నిర్మాణానికి 25,000 రూపాయలు విరాళంగా ఇచ్చారు. వికలాంగుడైన గవర శ్రీనుకి ప్రతి నెలా 1,000 రూపాయలు ఇస్తానని హామీ



ఇచ్చారు. నాయనమ్మపాలెం గ్రామంలో టీడీపీ వార్డు మెంబర్లు, యువత వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే రాజశేఖర రెడ్డి చేపట్టిన అన్ని పథకాలు అమలు చేస్తామని, నవరత్నాలు గురించి నాలుగు గ్రామాల్లో ప్రజలకు వివరించారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో జన్మభూమి కమిటీ వారు చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు వివరించారు. గత ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని తెలుగుదేశ ప్రభుత్వాన్ని విమర్శించారు. టీడీపీకి రోజులు దగ్గరపడ్డాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి లేని పరిపాలన సాగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వనం అచ్చెన్నాయుడు, తుంపాల అప్పారావు, కొటాన కోటేశ్వరరావు, సబ్బవరపు నారాయణమూర్తి, సబ్బవరపు ముత్యాలు నాయుడు, అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



---

## బి.సిలను వంచించిన చంద్రబాబుపై గళమెత్తుతాం

### వై.సీ.పీ జిల్లా నాయకులు అల్లి రాజబాబు విమర్శ

పిఠాపురం : బి.సిలను చంద్రబాబు వంచించి సదస్సుల పేరుతో మోసం చేస్తున్నారని, ఆదరణ పేరుతో నాసిరకపు పనిముట్లు ఇచ్చి బి.సిలను అవమానిస్తున్నారని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ బి.సి నాయకులు అల్లి రాజబాబు విమర్శించారు. పిఠాపురం స్థానిక వై.సీ.పీ కార్యాలయంలో కోఆర్డినేటర్ పెండెం దొరబాబుతో కలిసి ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లడుతూ ఆదరణ పథకం పేరుతో ధరఖాస్తులకు ఆహ్వానిస్తే బి.సి సోదరులు లక్షల్లో ధరఖాస్తులు వచ్చాయని, కాని ఎంతమందికి పథకం చేరిందో మీసర్వేలే తేటతెల్లం చేస్తున్నాయని, అందునా నాసిరకపు పనిముట్లు ఇచ్చారని, ఇది బి.సిలను అవమానాలకు గురిచేయడంమేనని విమర్శించారు. గత ఎన్నికల్లో బి.సిలకు అనేక రకాల హామీలనిచ్చి, గద్దెనెక్కిన తరువాత బి.సిల హామీలను ప్రక్కన పెట్టారని, అమలు చేయమని కోరిన నాయీబ్రాహ్మణ సోదరులను అవమానవీయంగా మాట్లాడారని, అన్ని బి.సి కులాలను అవహేళన చేసారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో

సదస్సుల పేరుతో మరో వంచనకు దిగుతున్నారని దుయ్యబట్టారు. తగిన విధంగా బి.సిలంతా టి.డి.పికి గుణపాఠం చెబుతారన్నారు.

చంద్రబాబు బి.సిలపై వంచనకు నిరశనగా 24వ తేదీ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద వంచనపై గర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. కోఆర్డినేటర్ పెండెందొరబాబు మాట్లాడుతూ టి.డి.పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాయమాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నోట్ల రద్దు అతిపెద్ద కుంభకోణం

**- మోదీ అవకాశాలను దుర్వినియోగం చేస్తున్నారు - తాజా పుస్తకంలో యశ్వంత్ సిన్హా ధ్వజం**

దిల్లీ: జీడీపీ గణాంకాలు తప్పుదారి పట్టిస్తున్నాయి.. ఆర్‌బీఐ స్వయంప్రతిపత్తి తీవ్ర ఆందోళనలో ఉంది.. ఇక నోట్ల రద్దు అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణం అని మాజీ ఆర్థికమంత్రి, భాజపా మాజీ నేత యశ్వంత్ సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన రాసిన తాజా పుస్తకంలో కేంద్రప్రభుత్వం, ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ అవకాశాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

India Unmade: How the Modi Government Broke the Economy పేరుతో రాసిన పుస్తకంలో యశ్వంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఆర్థికవ్యవస్థను సరికొత్త శిఖరాలను చేర్చేందుకు ప్రధాని మోదీకి బంగారం లాంటి అవకాశం వచ్చింది. దీంతో భారత్‌ను పేద దేశం నుంచి మధ్యస్థాయి దేశంగా ఎదిగేలా చేయొచ్చు. అయితే ఆ అవకాశాలను మోదీ దుర్వినియోగం చేశారు అని యశ్వంత్ పేర్కొన్నారు. కొంతమంది చెబుతున్నట్లు తనకు మోదీతో ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని.. మంత్రిని చేయలేదనో, పదవి ఇవ్వలేదనో తాను ఈ వ్యాఖ్యలు చేయట్లేదని యశ్వంత్ అన్నారు. నిజం చెప్పాలంటే మోదీలో సామర్థ్యం ఉందని 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో తాను గుర్తించానని చెప్పారు. అయితే ఆ సామర్థ్యాన్ని సరిగా ఉపయోగించట్లేదని ఆరోపించారు. నోట్ల రద్దు, ఉద్యోగాలు, జీడీపీ గణాంకాలు, మేకిన్ ఇండియాపై కూడా యశ్వంత్ విమర్శలు చేశారు. 2016 నవంబరు 8న ప్రకటించిన నోట్ల రద్దు నిర్ణయం చాలా విచిత్రమైనది. అది పాలనా వ్యవహారాలకు ఏ విధంగానూ ఉపయోగపడట్లేదు.

ఇక మేకిన్ ఇండియా.. అతిపెద్ద వైఫల్యం. 2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నేషనల్ మాన్యుఫాక్చరింగ్ కాంపిటీటివ్‌నెస్ కౌన్సిల్ వంటిదే మేకిన్ ఇండియా.

రెండింటిలో పెద్ద తేడా ఏంలేదు అని ఆయన దుయ్యబట్టారు. ఇక ప్రధాని మోదీ చెప్పిన స్వయం ఉపాధి మార్గాలు.. నిరుద్యోగాన్ని ఏ మాత్రం తగ్గించలేవని యశ్వంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అపోలో హాస్పటల్‌లో న్యూరోనేవిగేషన్ సిస్టం ప్రారంభం

## అపోలో వైద్య సేవలు ప్రసంశించిన మేయర్, ఎమ్మెల్యే



కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రప్రధమంగా అత్యాధునిక న్యూరోనేవిగేషన్ సిస్టంను తూర్పుగోదావరి జిల్లా కాకినాడ అపోలో హస్పిటల్ అందుబాటులోనికి తెచ్చింది. శనివారం స్థానిక అపోలో ఆసుపత్రిలో న్యూరోనేవిగేషన్ సిస్టంను లాంఛనండా మేయర్ సుంకర పావని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపోలో హస్పిటల్ వైద్యరంగంలో విశేష సేవలందించి ఎంతో మందికి ప్రాణ దానం చేసిందన్నారు. అంతేకాకుండా మహానగరాలకే పరిమితమైన వైద్యాన్ని సైతం కాకినాడ పరిసర ప్రాంతాల వారికి అందుబాటులోనికి తెచ్చిందన్నారు. అనంతరం గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తిలు మాట్లాడుతూ వైద్యరంగాల్లో నూతన విధానాలను ప్రవేశ పెట్టి రోగికి సులువుగా వైద్యం చేయడంలో అపోలో వైద్యులకే తగిందన్నారు. అటువంటి నూతన విధానం ద్వారా వైద్యం చేసి విలువైన ప్రాణాలను నిలబెట్టడంలో అపోలో ముందుటుందన్నారు. అనంతరం న్యూరో సర్జన్ డా. ఎంవి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికారలు సమకూర్చి అతిక్లిష్టమైన బ్రెయిన్, వెన్నుముక్క శస్త్ర చికిత్సలు అతి చిన్న రంధ్రం ద్వారా చేసిరోకి తొందరగా కోలుకొనే విధంగా ఈ కంప్యూటర్ నేవిగేషన్ ద్వారా సులువుగా చేయవచ్చునన్నారు. చాలా సురక్షితమైన ఈ కంప్యూటర్ నేవిగేషన్ ఉపమోగించ ఎంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలైనా సులువుగా చేయవచ్చన్నారు. ఈ విధానం దేశంలోనే అతి తక్కువగా అందుబాటులో ఉన్నాయని అన్నిటికన్నా అపోలో ఆత్యాధునికమైన పరికరం కలిగి ఉందన్నారు. ఈ విధానం వలన పెద్ద అపరేషన్ సైతం ఎటువంటి ఇబ్బంది లేకుండా అతితక్కువ సమయంలో చేయవచ్చన్నారు. ఈ పరికరం ఖరీదు రూ .2కోట్లు పైబడి ఉంటుందనా వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సుంకర తిరుమల కుమార్, అపోలో హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా.పి. చటర్జీ, పరిపాలనా అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవారి ప్రణయకలహోత్సవం..



తిరుమల: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతోన్న తిరుమల శ్రీవారి ఆలయంలో రోజూ ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. శ్రీవేంకటేశ్వరుడు తన ఉభయ దేవేరులతో పాల్గొనే కలహ శృంగార భరితమైన ఉత్సవం ప్రణయకలహోత్సవం డిసెంబరు 23న నిర్వహించనున్నారు. ఏటా వైకుంఠ ఏకాదశి ముగిసిన ఆరు రోజుల తర్వాత శ్రీవారి ప్రణయకలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఉత్సవాన్ని వైభ్వంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రణయకలహోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 4.00 గంటల అనంతరం మలయప్పస్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను బంగారు పల్లకీలపై వేర్వేరుగా ఊరేగిస్తారు. వైభవోత్సవ మండపం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన శ్రీవారు, అమ్మవార్లు వరాహస్వామి ఆలయం వద్ద ఒకరికొకరు ఎదురుపడతారు.

ఇక్కడే స్వామి, అమ్మవార్ల తరఫున పండితులు ఆళ్వారు దివ్యప్రబంధంలోని పాశురాలతో స్తుతిస్తారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు స్వామివారిని నిందాస్తుతి చేస్తారు. అనంతరం ఒకరిపై ఒకరు పూల్బంతులను విసరడం, స్వామివారు పుష్పఘాతం నుంచి తప్పించుకోవడం లాంటి ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ ప్రణయకలహ మహోత్సవం ఘనంగా సాగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం శ్రీవారి ఆలయంలో వసంతోత్సవ సేవను టిటిడి రద్దు చేసింది. ప్రతి నెలా పౌర్ణమినాడు శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తుంటారు. అయితే, మార్గశిర పౌర్ణమి (డిసెంబర్ 22)న ఈ సేవను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పున్నమి గరుడసేవను రద్దు చేశారు.

# మహిళా చట్టాల అమలులో నిర్లక్ష్యం వద్దు

## గీతం న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ




సాగర్‌నగర్: రాజ్యాంగ పరంగా మహిళల కోసం నిర్దేశించిన చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే దాని ప్రభావం సమాజంపై తీవ్రంగా ఉంటుందని గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యనారాయణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో శనివారం మహిళల హక్కులు-చట్టాలు-అమలు అనే సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలకు కారణం చట్టాల అమలులో శ్రద్ధ చూపకపోవడం, అవగాహన లేకపోవడమేనన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ .షీలా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించి అర్ధ శతాబ్ది దాటినా సంపూర్ణ అక్షరాస్యత సాధించలేక పోయామని, గ్రామీణ ప్రాంతాలలో స్త్రీ విద్య పెరగాలని తద్వారా హక్కులు, చట్టాల పట్ల అవగాహన ఏర్పడగలదన్నారు. గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కనకలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వ హించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# 24 నుంచి డీఎస్సీ.. 2 విడతల్లో పరీక్షలు

అమరావతి: డిసెంబర్ 24 నుంచి డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. తొలి విడతలో స్కూల్ అసిస్టెంట్, పీజీటీ, టీజీటీ, పీఈటీ, ప్రిన్సిపాల్, మ్యూజిక్, ఆర్ట్ అండ్ డ్రాయింగ్, క్రాఫ్ట్, పండిట్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండో విడత జనవరి 18 నుంచి ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. 7,902 పోస్టులకు రికార్డు స్థాయిలో 6,08,159 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. 124 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# నేపాల్‌లో ఘోర బస్సు ప్రమాదం

ఖాట్మాండ్ : నేపాల్‌లో విషాదం చోటుచేసుకుంది. విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 23 మంది విద్యార్థులు మరణించగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఖాట్మాండ్‌లోని సేన్‌చుక్ పాలిటెక్నిక్ కాలేజీకి చెందిన విద్యార్థులు విహారయాత్రకు వెళ్లి వస్తుండగా శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాజధానికి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామీ గ్రామ సమీపంలోకి రాగానే అదుపు తప్పిన బస్సు 700 మీటర్ల ఎత్తు నుంచి లోయలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.

కాగా రోడ్లు అధ్వానంగా ఉన్న కారణంగానే తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల్లో నేపాల్ జరిగిన రెండో ప్రమాదం ఇది. డిసెంబరు 15న ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు లోయలో పడిపోవడంతో 20మంది మరణించగా, మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# గీతంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

## రామానుజన్‌కు విద్యార్థుల నివాళి



సాగర్‌నగర్: సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలలో గల గణిత శాస్త్ర విభాగాలు సంయుక్తంగా శనివారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించాయి.

కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఐఐటి-భువనేశ్వర్ విజిటింగ్ ప్రొఫెసర్ వై.వాసుదేవరావు మాట్లాడుతూ గణిత శాస్త్రంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అవగాహన చేసుకోవాలని, నూతన అన్వేషణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గీతం ఇన్‌ఛార్జి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ వంటి వృత్తి విద్యలలో గణితశాస్త్రం, గణాంక శాస్త్రాలకు ఎనలేని ప్రాధాన్యత ఉందన్నారు. డేటా అనలటిక్స్, బిగ్ డేటా వంటి కొత్త ఉపాధి అవకాశాలను అందుకోవాలంటే గణిత శాస్త్రం తప్పనిసరి అన్నారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో పట్టు లేకుండా ఇంజనీరింగ్ కోర్సులలో నైపుణ్యత సాధించడం అసాధ్యమన్నారు. ఇంజనీరింగ్ కెరీర్‌గా మలచుకునే వారు గణిత శాస్త్రానికి సహితం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి మాట్లాడుతూ జీవశాస్త్రాలకు, రసాయనిక, భౌతిక శాస్త్రాలకు గణితంతో సరిహద్దులేని సంబంధం ఏర్పడుతోందన్నారు.

విభాగాల మధ్య పరస్పర అవగాహనతో సంయుక్త అధ్యయనాలకు తాము ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగం అధిపతులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రవిశంకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# అన్నూర్ ప్లే స్కూల్‌లో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు...



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిధి పార్వతీ నగర్ వద్ద నున్న అన్నూర్ ప్లే స్కూల్‌లో శనివారం ఉదయం క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు .చిన్నారులు శాంతక్లాజ్, దేవదూతల వేషధారణలో కనువిందు చేశారు . వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు . చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు . కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫరీద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షహరత్ బీబీ, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు .

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల హతం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. పుల్వామా జిల్లాలో శనివారం భద్రతాబలగాలు చేపట్టిన కాల్పుల్లో ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది జకీర్ మూసా ముఖ్య అనుచరుడిని కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. పుల్వామాలోని అవంతిపొరా ప్రాంతంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో భద్రతాబలగాలు ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేపట్టాయి.

ANNAMALAI UNIVERSITY
Directorate of Distance Education
COURSES OFFERED
B.A., B.Com, BBA, BCA, B.Sc, M.A., M.Com, M.Sc., B.Lisc., M.Lisc.,
PG - MBA, MCA, Diploma, PG.Diploma, Computer Science and IT Courses, Industrial Safety, Lateral entry programs
UG & PG Discontinue Students
Direct Eligible Final Year
9603485698, 6281490615

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# కాంగ్రెస్ గూటికి పరుచూరి

## పరుచూరికి సినిమా చూపించిన జనాలు .. కంగు తిన్న భాస్కర్



అనకాపల్లి: పరుచూరి క్రియేషన్స్ పతాకంపై భాస్కరరావు స్వీయ దర్శకత్వంలో ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రధాన భూమిక పోషించిన, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అతిథి పాత్రలో నటించిన " కాంగ్రెస్ గూటికి పరుచూరి" అనే హాస్య చిత్రం అనకాపల్లి పొలిటికల్ బాక్స్ ఆఫీస్ వద్ద తొలిరోజే అట్టర్ ప్లాప్ అయ్యింది. ఇంతకీ ఈ సినిమా కథ ఏమిటా అని ఆలోచిస్తున్నారా.. అయితే ఇది చదవండి........ పరుచూరి భాస్కరరావు.. ఈ పేరు వినగానే మనకు సదరు వ్యక్తి గుర్తుకొచ్చి కొంచెం కోపం వస్తుంది కదా! రాదా మరి ప్రస్తుత రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో మంత్రిగా ఉన్నప్పుడు అనధికారికంగా అనకాపల్లిని ఏలి, స్వార్థ ప్రయోజనాల కోసం ఎందరో ఆత్మగౌరవాన్ని గేలి చేసిన మహనీయుడు ఈయనే కదా. మునుపటి ఎన్నికల ముందు నుంచి అనకాపల్లి జనం మధ్య నుంచి తప్పించుకుని పోయిన ఇతగాడు మళ్లీ ఇక్కడికొచ్చాడు. దానికి అతను చెబుతున్న కారణాల్లో ఒకటి ప్రత్యేక రాజకీయాల్లోకి రావడం. రెండోది అనకాపల్లి ప్రజలు అతనిని రమ్మనడం. మొదటి దాని గురించి మాట్లాడుకుంటే నిజానికి గెలవడం వరకే గంటా పని. తర్వాత తెర ముందు, తెర వెనక అన్ని భాస్కరరావే. అలాగే కాంగ్రెస్, టీడీపీలో ఇతనికి క్రియాశీలక సభ్యత్వాలు ఉన్నట్టు వినికిడి. మరలాంటి సందర్భంలో ఇతను కొత్తగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ఏమిటో?

రెండోది అనకాపల్లి ప్రజలు అతనిని రమ్మనడం.. ఇది చాలా హాస్యాస్పదం. ఎవరైనా గతి లేక ఇక్కడికొస్తే వారిని ఆదరించడం తప్ప కోరి ఎవరినీ పిలిచి తన్నించుకునే అలవాటు అనకాపల్లి ప్రజలకు లేదు. కాగా ఎన్నికలు సమీపంలో ఉన్న నేపథ్యంలో తనకు తానే ఆహ్వానం ఇచ్చి పుచ్చుకుని అనకాపల్లిలో దిగబడ్డాడు. అన్ని పార్టీలు ఇతగాడిని కాదు పొమ్మన్న వేళ ఏలా జరిగిందో ఏమో కానీ కాంగ్రెస్‌తో దోస్తీ కుదిరింది. ఆకలి మీద ఉన్న పులికి క్షురములే క్షీరాన్నం అన్నట్టు ఆ పార్టీ పెద్దలందరినీ సినిమా స్టైల్లో కలిసేసి హుటాహుటిన కాంగ్రెస్ కండువా కప్పేసుకుని పెద్ద సినిమా తీసేసాడు. కానీ ఏం లాభం నెగిటివ్ టాక్ తో బాక్స్ ఆఫీస్ బీటలు వారింది. ఇకపోతే ఈ సినిమా రిలీజ్ ఫంక్షన్.. అదేనండీ భాస్కరరావు కాంగ్రెస్ పార్టీ చేరిక సభ అనకాపల్లి బైపాస్ రోడ్డులో జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ 300 రూపాయలు వంతున ఎదురు కట్నం ఇచ్చి తీసుకొచ్చినా వారు సభ మధ్యలో భోజనం చేసి బయలుదేరి వెళ్లిపోయారు. దాంతో మొదటి వికెట్ పడిపోయింది. అలాగే మొత్తం 60 వేల మందికి భాస్కరరావు ఆహ్వానం పంపగా రెండు వేల మందికి మించి రాలేదు. ఈ విషయం అందరికీ తెలిసి రెండో వికెట్ పడిపోయింది.

ఇదిలావుండగా... కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సిలో రాష్ట్ర మాజీ మంత్రి అని రాయడం వల్ల భాస్కరరావు జ్ఞాన శూన్యత అందరికీ తెలిసిపోయి ముచ్చటగా మూడో వికెట్ రాలిపోయింది. ఏదో అమావాస్య గనుక అమ్మవారికి ఉపారం అన్నట్టు పార్టీలో చేరారు కాబట్టి హడావుడి మినహా అంతకు మించి అక్కడ ఏమీ లేదని వెళ్లి వచ్చిన వారు చెబుతున్నారు. ఇక భాస్కరరావు తన ప్రసంగంలో తాను అనకాపల్లిలో పోటీ చేయడానికి గల కారణాలను గానీ, గెలిస్తే చేకూర్చే ప్రయోజనాల గురించి గానీ ప్రస్తావించకుండా ఈ సభతో ఎలాంటి సంబంధం లేని ప్రత్యేక హెూదా కోసం మాట్లాడి వదిలేయడంతో మొత్తం తుస్సుమంది. ఏమైనా పరుచూరి వారి పొలిటికల్ కామెడీ చిత్రం మొదటి రోజే మొగ్గలేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

### జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని

# దుప్పట్లు పంపిణీ

## వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్



విశాఖపట్నంట వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జననేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వై.యస్. ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద విద్యార్ధులకు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు మాట్లాడుతూ వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడానికి సంవత్సరం రోజుల నుండి ప్రజాసంకల్ప యాత్ర చేస్తున్నారని అన్నారు. వై.యస్.ఆర్. సువర్ణ పరిపాలన ఆంధ్రప్రదేశ్‌కు రావా లంటే ఒక్క వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి వలన మాత్రమే సాధ్య మన్నారు. వై.యస్.ఆర్., వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న, ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా కావాలన్నా నవ రత్నాలు, అమ్మబడి, పూర్తిస్థాయి ఫీజు రీఎంబర్స్‌మెంట్ లాంటి బృహత్తర పథకాలు వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి మంచిపాలన ఇస్తారన్నారు. అందుకోసమే వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవరకు విద్యార్థిలోకం అంతా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వుండి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు బి.కాంతారావు రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్, ఎమ్.కళ్యాణ్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు: క్రాంతికిరణ్, జగదీష్, పవన్, శంకర్, ఆశీష్, విజయక్రిష్ణ, లీలాకృష్ణ, అనిల్, యుగంధర్, రమణ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



శనివారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న భాజపా ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్‌కు పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలువా కప్పి స్వాగత సత్కారం పలుకుతున్న నగర బీజేపీ అధ్యక్షుడు వీ నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి కాశీ విశ్వనాథ్ రాజు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, పరశురామరాజు తదితరులు

### కరాటే విజేతలకు సీతారాం అభినందనలు

అనకాపల్లిః విశాఖ స్వర్ణ భారతి స్టేడియంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో గెలుపొందిన వారిని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం శనివారం అభినందించారు. కశింకోటకు చెందిన ఎం. లావణ్య (స్వర్ణ), కె. సాహితీ (కాంస్య), పి. వి. ఎస్. కీర్తి (కాంస్య), సిహెచ్. జ్ఞానేశ్వరి (కాంస్య) సాధించిన తరుణంలో వారిని సీతారాం సత్కరించారు.

### వ్యర్థాల నిర్వహణ

# ఇంటికి అవార్డుల రిజిస్ట్రేషన్ డిశంబరు 31 వరకు పొడిగింపు

- అవార్డుల కోసం రిజిస్టర్ చేసుకోండి
- స్వచ్ఛ విశాఖ సాధనకు దోహదపడండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్‌కు అను సంధానంగా వ్యర్థాలను (తడి చెత్తను) ఇంటి వద్ద నిర్వహించి కంపోస్టు తయారు చేసే గృహ యజమానులను ప్రోత్సహించ డానికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు జివియంసి కమిష నర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తడి చెత్తను వారి ఇంటి వద్దే నిర్వహించే విశాఖ ప్రజలు అవార్డుల కోసం పేర్లను నమోదు చేసుకోడానికి డిశంబరు 25 నుండి 31 వ తేది వరకు పొడిగించినట్లు వివరించారు. 2019 స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంక్ కోసం నగర పాలక సంస్థకు తోడ్పడాలని కోరారు. ప్రతి ఇంటి నుండి తడిచెత్తను సమర్థంగా నిర్వహించి పరిశుభ్ర (స్వచ్ఛ) విశాఖ లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు.

అవార్డుల నమోదు కోసం ఇంటి యజమాని/సంస్థ పేరు, డోర్‌నెంబర్, వార్డు నెంబరు, జోన్ వివరాలు, అడ్రసు, ఇ-మెయిల్ ఐడి వివరాలను ఫోన్ నెంబర్లకు 9866815597, 7382420996, 7207835806, 9701930683, 9908620174 నెంబర్లకు తెలియజేయవచ్చునని స్పష్టం చెశారు.

# నగర పరిశుభ్రతకు దోహదపడండి

## జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు అంకితభావంతో దోహదపడాలని జివియంసి కమిషనర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా రెండవ జోన్ యం.వి.పి 5వ సెక్టార్ 8వ వార్డులో శనివారం ఆయన పర్యటించారు. మెయిన్ రోడ్లతోబాటు ఇతర రోడ్లను కూడా పరిశుభ్రంగా ఉండేటట్లు పారిశుధ్య కార్మికులు చూడాలన్నారు. సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ పర్యవేక్షించాలని పేర్కొన్నారు. స్వచ్ఛత పాటించాలని, ప్రజలతో పాటింపజేయ డంలో సఫలీకృత కావాలని కోరారు. తొలుత వివాదాస్పద స్థలానికి కొలతలు పరిశీలించి పలు సూచనలు చేశారు. జివియంసికి సంబంధించిన స్థలాలు ఆక్రమణలకు, కబ్జాకు గురవకుండా చర్యలు తీసుకోవాలని ఏసిపి నాయుడును ఆదేశించారు.

పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి నాయుడు, ఇ.ఇ వెంకటి, ఆర్.ఓ రమేష్, డి.ఇ వెంకటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఏ.ఇ నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోవింద తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ గర్భంలో ఉన్నప్పటి నుంచి సంక్షేమ పథకాల అమలు

## గర్భిణీలకు పోషకారం అందజేత

## రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు



కంచరపాలెంః బిడ్డ పుటిన తర్వాతే కాకుండా బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండే పౌష్టికమైన ఆహారం తీసుకోవాలనే ఉద్దేశంతో గర్భిణీలకు పప్పుచెక్కిలు, గుడ్లు ,పాలు ,బెల్లం , ఖర్జురము, రాగి పిండి ,భోజనం అందజేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. శనివారం 37వ వార్డులో పర్యటించిన ఆయన ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉదయం నీలకంఠానగర్ గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో అప్పారావు గర్భిణీలకు రాష్ట్ర ప్రభుత్వం వారు అందజేస్తున్న పోషకాహారాన్ని అందజేశారు . ఆయన 2014 ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం జననం నుండి మరణం వరకు 114 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలియజేసారు . మళ్లీ మన నాయకుడిని 2019లో జరిగే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బుద్ద లక్ష్మి ,ఆశా వర్కర్ వర్రీ సంతోషి ,గర్భిణీలు ,పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# జనసేనలో పలువురి చేరిక



అనకాపల్లిః కశింకోట మండలం లో గల న పలు గ్రామాలకు చెందిన సుమారు 40 మంది యువకులు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు. వారందరికీ సీతారాం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యే వరకు ప్రతి కార్యకర్త అలుపెరగక శ్రమించాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీ నాయకుల ఆగడాలను అరికట్టేందుకు ఇకపై అనకాపల్లి జనసేన పార్టీ చేపట్టే కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనకాపల్లిలో జనసేన పేరు చెబితే టిడిపి, వైయస్సార్సీపీలో దడ పుడుతోందన్నారు. ఏ ఎన్నికలు జరిగినా మెజార్టీ స్థానాలు జనసేన గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, ఐ. నాయుడు, షేక్ ఉమర్, దాడి బుజ్జి, సురభి హరీష్, మళ్ల రాజా,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దీక్షలా? ప్రచార దీక్షలా?

## ధర్మ దీక్షల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు .. సీఎంకి సిపిఎం వ్యతిరేకత

విశాఖపట్నంః ధర్మ దీక్షల పేరుతో విశాఖ జిల్లాలో ఉన్న అత్యధిక బస్సులను ముఖ్యమంత్రి సభలకు మళ్లించి ప్రజల్ని రోడ్లు పై పడిగాపులు కాయించడం సరైంది కాదని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలలో పలు దఫాలు విశాఖపట్నం, ఉత్తరాంధ్ర పర్యటనలకు వచ్చిన ప్రతి సందర్భంలో బహిరంగ సభలను పెట్టి ఆర్టీసి బస్సులలో రోజు వారి ప్రయాణించే బస్సులను తమ సభలకు మళ్లించి ప్రయాణిలకును తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనివల్ల ఆర్టీసి మీద ఆధారపడిన విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల బస్సులు లేకుండా చేస్తున్నారు. దీనిపై ఎన్ని పర్యాయాలు పిర్యాదు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. హిరంగసభలు పెటుకోవాలంటే ఆర్టీసిని, ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా ప్రత్యమ్నాయ ఏర్పాటు చేసుకోవాలి తప్ప ఈ రకంగా వ్యవహరించడం సమంజసం కాదు. ప్రజాదనాన్ని ఈ విధంగా తన స్వంత ప్రచారానికి ఉపయోగించుకోవడం కూడా ఈ ప్రభుత్వానికి తగనిపని. ఈ విధంగా ప్రజల సమయాన్ని అనేక బహిరంగ సభలు ప్రభుత్వం పెట్టి ఆర్టీసీని నిలువుదోపిడి చేస్తోంది. దీనివలన ప్రయాణీకులకు ఆర్టీసి మెరుగైన సేవలు అందించలేకపోతుంది. అలాగే ధర్మ దీక్ష పేరుతో రాజకీయ దీక్షగా మార్చేసి ఎన్నికల ప్రచార దీక్షలుగా వున్నాయి.

# 11వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లిః అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి పదకొండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం చూస్తే రైతులంటే ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వారిలో మార్పు వచ్చే వరకూ ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనకాపల్లి ఆర్డీవో మాత్రం రైతులను కలవకుండా ముఖం చాటేయడం బాధాకరమన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ దశల వారీగా ఆందోళన ఉధృతం చేస్తామని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టి. వెంకుపాలెం రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిశు గృహకు లిటిల్ హార్ట్ ఫౌండేషన్ వితరణ



కాకినాడ : జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వమిస్తున్న శిశుగృహానికి కాకినాడ లిటిల్ హార్ట్ పౌండేషన్ వ్యవస్థాపకులు ఐశ్వర్య బొజ్జా భానుగుడి సమీంపలో గల శిశుగృహాన్ని ఆమె శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆధరణకోల్పోయిన చిన్నారులను అక్కున చేర్చుకొని వారి యోగక్షేమాలు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా,ఐసిడిఎస్ అధికారులు తీసుకొంటున్న చర్యలను ఆమె కొనియాడారు.శిశు గృహలో అనాధ పిల్లలను చూచి చలించి వారికి తన వంతుగా సహయంచెయ్యాలని సంకల్పించానన్నారు. దీనిలో భాగంగా తమ సంస్థ లిటిల్ హార్ట్ అఆధరణ కోల్పోయిన చిన్నారులకు సహాయ పడాలని తమ వంతుగా రూ.30వేల ఖరీదుచేసే కంప్యూటర్‌ను, చలి కోటులను, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలు లిటిల్ హార్ట్ చేపడుతుందని,సమాజ సేవ చెయ్యాలనే తపన కలిగిన యువతకు తమ సంస్థ ఆధ్వర్యంలో త్వరలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.

# ఆచార్య పడాల్‌కు 'రూలా' ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు



ఆంధ్రవిశ్వకళాపరిషత్ః ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య ఎస్.బి.పడాల్‌కు ఇంటర్నేషనల్ ఇన్నోవేషన్ అండ్ బెటర్‌మెంట్ ఎక్సలెన్సీ ఇన్ టెక్నికల్ రిసెర్చ్ అవార్డు లభించింది. 'జీవవైవిధ్యపరిరక్షణ' పరిశోధనలో భాగంగా విశాఖపట్నం మన్యం జి.మాడుగుల మండలంలోని "సంజావనం అటవీ ప్రాంతంలోని దేవతావృక్షాలు - అడవుల సంరక్షణ" అనే అంశం మీద పరిశోధన చేసినందుకు ఆచార్య పడాల్‌కు ఈ అవార్డు దక్కింది. ఈ పరిశోధనలో వృక్షశాస్త్ర విభాగానికి చెందిన ఆచార్య డి.సంధ్యాదీపిక, డాక్టర్ కోడా సత్యవతిలు పాల్గొన్నారు. చెట్లకు పూజలు నిర్వహించడం ద్వారా ఆదివాసీలు ఏ విధంగా అడవుల పరిరక్షిస్తున్నారో ఈ పరిశోధనలో వెల్లడించారు. వనదేవతా సంస్కృతిని సృష్టించి సాంప్రదాయపద్ధతుల్లో ప్రకృతిని పరిరక్షిస్తున్న ఆదివాసీ ప్రజానీకం జీవనవిధానం కూడా ఈ పరిశోధనలో భాగంగా విశ్లేషించారు.

# ప్రజా స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు

## కేంద్ర వైఖరిపై ఎమ్మెల్యే వాసుపల్లి ఆగ్రహం



విశాఖపట్నం: ప్రజల స్వేచ్ఛకు ప్రధాని మోడి సంకెళ్లు వేస్తున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలు వాడే కంప్యూటర్లు, సెలఫోన్లపై నిఘా పెట్టడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా టిడిపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్రం వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మోడి నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజా స్వేచ్ఛను 10 కేంద్ర వ్యవస్థలకు దారదత్తం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. 2019 ఎన్నికల్లో మోడికి ఘోర పరాభవం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చిన రెహమాన్, హనీప్, తిత్తిసాయిబలరాం, నున్న నాగేంద్ర, రమేష్, కొల్లి సింహాచలం, బాపూ అనంద్, వినయ్, మైలపల్లి శ్రీను, ఇరోతి చినకుమార్, బంగారు రవిశంకర్, అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, జిఫ్రుల్లా, వాసవీ, నాసిఫ్ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారుల కమీషన్లకు అనుబంధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలు

## జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు సి.వి.ఎస్.భాస్కరం



అనకాపల్లి : వినియోగదారుల కమిషన్లకు అనుబంధంగా మధ్యవర్తిత్వం కేంద్రాలను ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనుందని జిల్లా వినియోగదారుల ఫోరం-1 అధ్యక్షురాలు సి.వి.ఎస్.భాస్కరమ్ తెలిపారు. జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య, మండల వినియోగదారుల మండలి సంయుక్త నిర్వహణలో జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ గౌరీ గ్రంథాలయంలో 'సకాలంలో వినియోగదారుల కేసుల పరిష్కారం' అంశంపై జరిగిన సదస్సుకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. వివాదాల పరిష్కారానికి కోర్టులే కాదు మద్యేమార్గాన్ని కూడా కక్షిదారులు అనుసరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నిర్ధిష్ట కాలం, నామ మాత్రపు ఫీజుతో సత్వర న్యాయాన్ని వినియోగదారుల ఫోరాలు అందిస్తున్నాయన్నారు. వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు అందిన 21 రోజుల్లోగా అది విచారణార్థమా, కాదా అన్న విషయం నిర్ధారణ అవుతుందన్నారు. భవిష్యత్‌లో ఆన్‌లైన్‌లో కూడా వినియోగదారుల ఫోరాల్లో కేసులు దాఖలు చేసే విధానం అమల్లోకి రానుందన్నారు. ఫోరంలో కేసు వేయడానికి న్యాయవాది అక్కరలేదన్నారు. బాధితుడుగాని, బాధితుని తరుపున సమర్థ వంతంగా వాదిస్తాడన్న నమ్మకం ఉన్న ఏ వ్యక్తినైనా వినియోగదారుల ఫోరంలో న్యాయవాది బదులుగా నియమించుకోవచ్చన్నారు. ప్రశ్నిస్తేనే మోసాలు తగ్గుతాయని ఆమె చెప్పారు.

జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ఆన్‌లైన్ మార్కెటింగ్ మోసాలు-పరిష్కారాలు, వివాదాల ప్రత్యామ్నాయ పరిష్కార పరిష్కారాల వేదికలు అంశాలు గురించి వివరించారు.

కార్యక్రమంలో విశ్రాంత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఫెడరేషన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ కన్సూమర్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు డాక్టర్ పి.రామారావు, శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కర్రి హనుమంతరావు, బుద్ధ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ భాషాభివృద్ధిపై సెమినార్

విశాఖపట్నం: ఉర్దూ భాష, హిందీ భాషాభివృద్ధి ఉర్దూ విద్య సంబంధిత విషయాలపై నేడు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డా॥ ఎస్.ఎమ్.డి నౌమాన్, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉర్దూ భాషాభివృద్ధిపై సెమినార్, ఉర్దూ విద్యపై చర్చ. 2 గంటలనుండి 3.30 వరకు బుధిల్ పార్కు నందు ఎవరైనా వారిని కలసి సమస్యలు తెలిపి చర్చించవచ్చును, సాయంత్రం 3.30 నుండి 5 గంటల వరకు ఉర్దూ మరియు హిందీ పోయిట్స్ మరియు స్కాలర్స్‌తో చర్చలు, అనంతంర దసపల్లా హెటల్‌లో గజల్ నైట్, డిన్నర్, ముషాయిరా ఉంటాయి. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, అయ్యన్న పాత్రుడు, గంటా శ్రీనివాసరావు, కళావెంకటరావు, పలువురు ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని ఉర్దూ అకాడమి ఛైర్మన్ తెలిపారు.